క్లుప్తంగా

ఘనంగా తీజ్ వేడుకలు



ధర్పల్లి: మండలంలోని డీబీ తండాలో శుక్రవారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా తండావాసులు సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండాలోని మహిళలు, యువతులు చిన్నారులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం యువతులు వెదురు బుట్టలో పెరిగిన గోధుమ మొలకలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

చెరువు వద్ద పూజలు

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఊర చెరువు భారీ వర్షాలు కురియడంతో ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీరు వల్ల పూర్తిస్థాయిలో చెరువు నిండిపోయి అలుగు పై నుండి నీరు ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఊర చెరువులో గంగమ్మ తల్లికి పూజలను నిర్వహించారు. ఊర చెరువు పూర్తిస్థాయిలో నుండి అలుగు పోయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రాజేశ్వర్ నాయకులు రాజ్ పాల్ రెడ్డి, చిన్నారెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులకు కృషి అభినందనీయం



సుభాష్‌నగర్: తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించే విషయంలో కృషి చేసిన తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి వంగా రవీందర్‌రెడ్డి, గౌతమ్‌కుమార్‌ను జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీధర్, బావయ్య, ట్రెసా ఉపాధ్యక్షుడు భూపతి ప్రభు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్‌లో నీటి మునిగిన పంట పొలాలను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతుండటంతో పంట పొలాలు మొత్తం నీటమునిగాయని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు న్యాలం రాజు, భరత్‌భూషన్, నూతల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ శివప్రసాద్, యామద్రి భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టోర్నీకి ఎంపిక



నిజామాబాద్ నాగారం: జిల్లాలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి చెందిన 9 మంది క్రీడాకారులు జాతీయస్థాయి టోర్నీకి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల కేంద్రీయ విద్యాలయ రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో హాకీ అండర్–17 బాలుర విభాగంలో తొమ్మిది మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వరరావు, మోహన్ దాస్, హాకీ టీమ్ కోచ్ గంగాధర్ తదితరులు అభినందించారు.

టేబుల్ టెన్నిస్‌లో పతకాలు..

కరీంనగర్ జిల్లాలో ఇటీవల జరిగిన టేబుల్ టెన్నిస్‌లో ఉమెన్ సింగిల్స్‌లో రన్నర్‌గా ఆర్. ప్రీతి, ఉమెన్ డబుల్స్‌లో విన్నర్లుగా స్వేత, ప్రీతి నిలిచారు. బాలుర విభాగంలో గణేష్ తృతీయ స్థానంలో నిలిచారు.

ఆ భూమి ప్రభుత్వానిదే!



ఖలీల్‌వాడి: నవీపేట మండలం బినోల గ్రామంలోని 776 గజాల భూమి ప్రభుత్వానిదేనని నిజామాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుష్బూ ఉపాధ్యాయ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఏజీపీ యెండల ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం..భూమి తమదేనని శ్రీనివాస్, మరికొందరు కోర్టులో దాఖలు చేశారు. వాస్తవ పత్రాలు లేవని కోర్టు నిర్ధారించింది. దీంతో గ్రామంలోని 776 గజాల భూమి గ్రామ పంచాయతీకి దక్కుతుందని కోర్టు తమ తీర్పులో చెప్పింది. విజయం సాధించడంతో సర్పంచ్ పీతాంబర్, కార్యదర్శి సాగర్ తదితరులు యెండల ప్రదీప్‌ను అభినందించారు.



జక్రాన్‌పల్లి: పడకల్‌లో నీట మునిగిన వరి పొలం



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లిలో పంట పొలంలో ఇసుక మేటలు



సిరికొండ: కొండాపూర్ వద్ద కోతకు గురైన పొలం



పడకల్‌లో కూలిన ఇల్లు

వరద నష్టం ఆనవాళ్లు

- దెబ్బతిన్న పంట పొలాలు
- కోతకు గురైన రహదారులు
- పలుచోట్ల కూలిన ఇళ్లు

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న పంటలను ఏవో వెంకటేష్ శుక్రవారం పరిశీలించారు. 1,085 ఎకరాలు వరి పంటకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేసినట్లు తెలిపారు. కప్పలవాగు, దొండ్లవాగు, తెల్లవలుగు వాగు, నడ్మి వాగులు పొంగిపొర్లడంతో పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. 18 ఇళ్లు పాక్షికంగా మరో ఐదు ఇళ్లు పూర్తిగా కూలిపోయినట్లు తహసీల్దార్ గఫార్‌మియా తెలిపారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్, నారాయణ్‌పేట్, పడకల్ గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. జక్రాన్‌పల్లిలో పంట పొలాల్లో ఇసుక మేటలు వాలాయి. పడకల్‌లో లోక నడ్పి గంగారెడ్డి, మేడిదపల్లి లింబారెడ్డి ఇళ్లు కూలిపోయాయి.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప పెద్ద చెరువుతో పాటు కొండెం చెరువు, కంజర్ పెద్ద చెరువు, మోపాల్, తదితర చెరువులన్నీ అలుగులు పారుతున్నాయి. కొండెం చెరువు కట్ట స్వల్పంగా కోతకు గురైంది. ముదక్‌పల్లిలో పంటపొలాలకు వెళ్లే రోడ్డు ధ్వంసమైంది. అధిక వర్షాలకు కాస్‌బాగ్‌తండా శ్మశానవాటికలోకి నీరు చేరాయి.



సిరికొండ: గడ్కోల్ వద్ద మొక్కజొన్న తోటలో వేసిన ఇసుక మేటలు



సిరికొండ: గడ్కోల్‌లో కూలిన ఇల్లు



సిరికొండ: మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఏవో వెంకటేష్



మోపాల్: కోతకు గురైన కొండెం చెరువు కట్ట



మోపాల్: కాస్‌బాగ్ తండా శ్మశానవాటికలోకి చేరిన నీరు

అధైర్యం వద్దు.. అండగా ఉంటా

- ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లో పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్

నిజామాబాద్ నాగారం: వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా బాధితులకు ధైర్యం చెప్పారు. శుక్రవారం భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని న్యాల్ కల్ రోడ్డు, రోటరీ నగర్, లలిత నగర్,భవాని నగర్,అయోధ్య నగర్,త్రివర్ణ గణేష్ కాలనీ లను పరిశీలించి స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నగరంలో ప్రతి డివిజన్ అభివృద్ధికి రూ. కోటి చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్ర జలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి భోజ న వసతి కల్పించామన్నారు. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టే వరకు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, కార్పొరేటర్లు పట్నం విక్రం గౌడ్, సుక్క మధు,ధర్మపురి, నాయకులు మురళి, నరేందర్ గౌడ్,కంచర్ల సంతోష్, గారిపల్లి ప్రవీణ్,గాండ్ల లింగం,అనిల్ రావు,పుప్పాల రవి, చింతకాయల రాజు, నర్సింగ్ మున్సిపల్ అధికారులు సాగర్, మురళి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్ గుప్తా

త్వరలోనే కొత్త వంతెనల నిర్మాణం

- టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ : వచ్చే వానాకాలం లోగా మండలంలో శిథిలావస్థకు చేరిన వంతెనల స్థానంలో కొత్త వంతెనలను నిర్మింపచేస్తానని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న కొండాపూర్ చెరువు అలుగు, బ్రిడ్జిని, తూంపల్లి వద్ద కప్పలవాగుపై ఉన్న బ్రిడ్జిని ఆయన శుక్రవారం పరిశీలించారు. కొండాపూర్‌లో ఊర చెరువు కింద కొట్టుకుపోయిన పొలాలకు చెందిన రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి నష్ట పరిహారం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. వరద ఉధృతికి దెబ్బతిన్న అలుగుకు మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అలుగు నీరు వెళ్లే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. తూంపల్లి వద్ద కప్పలవాగుపై దెబ్బతిన్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. తూంపల్లి ఊర చెరువు కట్టకు సమీపంలో ఉన్న పొలాల్లో నీటి తడులు రావడాన్ని పరిశీలించిన ఆయన కట్టకు సమీపంలో పొలాలు వేసుకోవద్దని రైతులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 60 ఏళ్లలో లేనంత వర్షం కురిసిందని, ఈ వర్షంతో రోడ్లకు, బ్రిడ్జిలకు, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. తూంపల్లి, కొండాపూర్ వంతెనలకు నిధులు మంజూరు చేస్తానన్నారు. గడ్కోల్ వద్ద కప్పలవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 12 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వానలు తగ్గగానే కోతకు గురైన రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తానన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పిస్తానన్నారు. జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, జెడ్పీటీసీ మాన్‌సింగ్, కేసీఆర్ దళ కన్వీనర్ దేవేందర్, ఆకుల తిరుమల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.



వరదను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

పాలకుల నిర్లక్ష్యంతోనే ముంపు

ఖలీల్‌వాడి: పాలకుల నిర్లక్ష్యం కారణంగా నగరంలోని పలుకాలనీలు నీట మునిగాయని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఖిల్లా రోడ్డులోని ఓ ఫంక్షన్‌హాల్ ముంపు బాధితులకు నగర కాంగ్రెస్ అధ్వర్యంలో ఆహార ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నా బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులు, ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవవేణు, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బీన్‌హందాన్, నాయకులు సంతోష్, రాజానరేంద్రర్ గౌడ్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితుల కోసం ఆహారాన్ని సిద్ధం చేస్తున్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

రైతులకు నష్టపరిహారమివ్వాలి

ధర్పల్లి: భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటపల్లి నగేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని డీబీ తండా, ధర్పల్లిలో భారీ వర్షాల వల్ల వరద ప్రవాహానికి నీటము నిగిన వరి పంటలను శుక్రవారం పరిశీలించారు. మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ నాయకులు రాకేష్, గంగారెడ్డి,అశోక్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండలో ధ్వంసమైన రోడ్డు, దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం జీపీ కార్మికులకు మద్దతు తెలిపారు.



అమరవీరులకు నివాళి



ఖలీల్‌వాడి: ఖమ్మం జిల్లా ముదిగొండలో భూ పోరాటంలో అమరవీరులైన వారి చిత్రపటాలకు సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. 16వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ముదిగొండ ప్రాంతంలో పేదలకు భూములు పంచాలని పోరాటం చేసిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం భూ పోరాట కార్యకర్తల పైన కాల్పులు జరిపి ఏడుగురి ప్రాణాలను బలిగొన్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, నగర కమిటీ సభ్యులు కె.రాములు, బాజిరెడ్డి అంజన్న, భాస్కర్, దీపిక, కళావతి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే చట్టాలపై అవగాహన

డిచ్‌పల్లి: రైళ్లపై రాళ్ల దాడి చేస్తే చట్టం ప్రకారం తీసుకునే చర్యలపై శుక్రవారం డిచ్‌పల్లిలో రైల్వే ప్రొటెక్షన్ పోర్స్, పోలీసు అధికారులు ప్రవీణ్‌కుమార్, సింహాచలం అవగాహన కల్పించారు. డిచ్‌పల్లి రైల్వేట్రాక్ ఇరువైపులా నివాసం ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నగరంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ మంద మకరందు

నిజామాబాద్ నాగారం: నగరంలో పలు పోలింగ్ కేంద్రాలను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు పరిశీలించారు. శుక్రవారం నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ, పూలాంగ్, వినాయక్ నగర్, కోటగల్లీ, జెండాగల్లీ, శివాజీనగర్ ప్రాంతాల్లో ఉన్న సుమారు 150 పోలింగ్ కేంద్రాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని బీఎల్‌వోలను కమిషనర్ ఆదేశించారు. ఆయన వెంటన ఆర్‌వో నరేందర్ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు భోజన వసతి



పాంగ్రాలో భోజనం వడ్డిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం పాంగ్రా సత్యనారాయణ ఆలయం వద్ద వరద బాధితులకు ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ఈస్ట్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు భోజనాలు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు నాగ్గల శ్రీకాంత్‌చౌదరి, నరసింహచారి, సాయన్న, నవీన్‌కుమార్, అభిలాష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి: నగరంలోని సీతారాంనగర్ కాలనీలోని బాధితులకు మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి సంజయ్ కూరగాయలు పంపిణీ చేశారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు.

కమీషన్ల కోసం ముంచుతున్నారు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): బీఆర్‌ఎస్ నాయకులు కమిషన్లకు కక్కుర్తిపడి రీ డిజైన్ చేసి మంచిప్ప ప్రాంతవాసులను ముంచుతున్నారని కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని మంచిప్పలో కొండెం చెరువు, పెద్ద చెరువులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 2014కు ముందే కాంగ్రెస్ హయాంలో ప్రాణహిత–చేవెళ్ల పథకానికి రూ.600 కోట్లు ఖర్చు చేసి బినోల నుంచి అలీ సాగర్, మాసాని చెరువు, కొండెం చెరువు వరకు టన్నెల్ నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మరో రూ.200 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యి రూరల్ నియోజకవర్గానికి సాగునీరు అందేదని తెలిపారు.

అయితే ప్రస్తుత నాయకులు కాలయాపన చేస్తూ పైపుల ద్వారా నీటిని అందించి అద్భుతం చేస్తామని చెప్పి తొమ్మిదేళ్లయినా పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాత డిజైన్ ప్రకారం పనులు చేపట్టి రూరల్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు, ముంపు నిర్వాసితులు నిమ్మల ముత్యం, మహమూద్, శ్రీనివాస్, నవీన్, దేవేందర్, భూపతిరెడ్డి, మోహన్, సాయికుమార్, సాయిరాం, సంగయ్య, వెంకట్ తదితరులు ఉన్నారు.



చెరువును పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,200
22 క్యారెట్స్	56,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	140	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	10	20	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు)- 10.25,1.20,4.15 7.15,10.15
స్క్రీన్-2	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-1.10,4.25,10.40; స్లిమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు) - 10.40; బేబి-2023(తెలుగు)-7.35
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు) - 1.20; ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు)-11.00,1.55,4.50 7.45,10.40
స్క్రీన్-2	బ్రో(తెలుగు)-10.00 12.55 3.50 6.45 9.40
స్క్రీన్-3	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50; బార్బీ(ఇంగ్లీష్)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10 6.30; ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	స్లిమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి